
సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
నిజామాబాద్
కామారెడ్డి
గురువారం 3 జూలై 2025 5 పేజీలు





### అంగన్వాడి కేంద్రాల ద్వారా

# పౌష్టికాహారాన్ని అందించాలి

## - జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు, గర్భిణీలకు నాణ్యతతో కూడిన పరిశుభ్రమైన పౌష్టికాహారాన్ని మాత్రమే అందించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ మహిళ శిశు అభివృద్ధి శాఖ అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ మహిళా, శిశు సంక్షేమ శాఖపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ముందు SAM, MAM పిల్లల శాతం అంగన్వాడీల వారీగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న పౌష్టికాహారలోప పిల్లలకు ప్రత్యేక పౌష్టికాహారం అందించి క్రమం తప్పకుండా వారి ఎత్తు బరువులు కొలిచి వారు ఆరోగ్యవంతమైన పిల్లలుగా ఎదిగేల చర్యలు తీసుకోవాలి అన్నారు. వర్షాకాలం వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందున అంగన్వాడి పరిసరాలను శుభ్రంగా ఉంచు తూ వేడి ఆహార పదార్థాలను (మిగతా 2లో)






### రోడ్డు ప్రమాదాల నియంత్రణకు

# పకడ్బందీ చర్యలు

## - రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో కలెక్టర్, సీపీ వెల్లడి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సంబంధిత అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం కలెక్టర్ అధ్యక్షతన రోడ్డు భద్రతా జిల్లా కమిటీ సమావేశం జరిగింది. పోలీస్, రవాణా, ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్, జాతీయ రహదారుల సంస్థ, జిల్లా వైద్యారోగ్య శాఖ, ఆర్టీసీ, రెడ్ క్రాస్ ప్రతినిధులు పాల్గొని రోడ్డు ప్రమాదాలను నిలువరించేందుకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. జిల్లా మీదుగా ప్రధాన ఎన్ హెచ్ 44, ఎన్ హెచ్ 63 జాతీయ రహదారులు వెళ్తుండడం వల్ల తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటికి ఆస్కారం లేకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రమాదాలు ఎక్కువగా జరుగు తున్న ప్రదేశాలను ఇప్పటికే బ్లాక్ స్పాట్లుగా పరిగణిస్తూ, చేపట్టాల్సిన చర్యలపై ఇదివరకటి సమావేశాల్లో తీసుకున్న అన్ని నిర్ణయాలు అమలు అయ్యేలా.చూడాలన్నారు. ప్రమాదాలకు దారి తీస్తున్న కారణాలను గుర్తించి, వాటికి పరిష్కారం, ప్రత్యామ్నాయాలు అమలు చేస్తే చాలా వరకు ప్రమాదాలకు అడ్డుకట్ట (మిగతా 2లో)

### జోన్ 2 బాసర లెవల్ పోలీస్ డ్యూటీ మీట్ - 2025

# కార్యక్రమంను ప్రారంభించిన పోలీస్ కమీషనర్

## - పాల్గొన్న నిజామాబాద్ , జగిత్యాల్ , నిర్మల్ , అదిలాబాద్ పోలీస్ సిబ్బంది

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:** 2లో




### ఫోక్సో కేసు నిందితునికి 20 సంవత్సరాల

# కఠిన కారాగార శిక్ష

## - 60 వేల జరిమాన విధింపు

నేరాలకు పాల్పడిన వారికి జైలు శిక్ష తప్పదు - ఎస్పీ రాజేష్ చంద్ర

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి** 2లో



### ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో

# అభివృద్ధి పనుల ప్రగతిపై జిల్లా కలెక్టర్ సమీక్ష

## - సీజనల్ వ్యాధుల నియంత్రణ.. వన మహోత్సవం..

## - ఎల్ఆర్ఎస్ అనుమతులపై అధికారులకు దిశా నిర్దేశం..

## - ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో పురోగతి సాధించాలి

**సూర్య ఆర్మూర్ ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. ఆర్మూర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఆయన బుధవారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పేద కుటుంబాలకు సొంతింటి కలను సహకారం చేయాలనే కృత (మిగతా 2లో)





## జోన్ 2 బాసర లెవల్ పోలీస్ డ్యూటీ మీట్ - 2025

# కార్యక్రమంను ప్రారంభించిన పోలీస్ కమీషనర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:** పోలీస్ విధినిర్వహణలో సామర్థ్యం పెంచడానికి తెలంగాణా రాష్ట్రంలో రెండవ పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహణలో భాగంగా నిజామాబాద్ పోలీస్ కమిషనరేటులో కార్యాలయంలో జోన్ 2 బాసర లెవల్ పోలీస్ డ్యూటీ మీట్ – 2025 కార్యాక్రమం ( నిజామాబాద్, జగిత్యాల్, నిర్మల్, అదిలాబాద్లి జిల్లాలు) పోలీస్ డిపార్ట్మెంట్ లో పోటీలు బుధవారం నిర్వహించినారు. ఈ పోటీల ద్వారా పోలీస్ విభాగంలో కానిస్టేబుల్ స్థాయి నుండి సి.ఐ స్థాయి వరకు పనిపద్దతులు మెరుగుపడి ఇన్వేస్టిగేషన్ స్థాయిలు పెరుగుతాయి , పనిలో పోటీతత్వం అలవాటుపడు తుంది. సైంటిఫిక్ ఇన్వేస్టిగేషన్ , ఫొరంసిక్ , ఫింగర్ ప్రింట్ ఇన్వేస్టిగేషన్ కోసం ఎంపికలో భాగంగా నేడు నిజామాబాద్ పోలీస్ కమీషనరేటులో నేరాలు జరిగినప్పుడు అట్టి నేరస్థలంలో సేకరించవలసిన నేర సమాచారం కోసం " పోలీస్ క్లూస్ " ఏ విధంగా సేకరించాల



అనేదాని కోసం ఎంపిక పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా పోలీస్ హెడ్క్వార్టర్స్ గ్రౌండ్, పోలీస్ కమాండ్ కంట్రోల్ కార్యలయం, పోలీస్ కార్యాలయం యందు లినిజామాబాద్ పోలీస్ కమిషనర్ %ఱ% పి. సాయి చైతన్య, ఐ.పి.యస్లిసమక్షంలో సి.ఐలు, ఎస్.ఐలు మరియు సిబ్బందికి ఎంపిక పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఇందులో లిసైంటి ఫిక్ ఎయిడ్స్ టూ ఇన్వెస్టగేషన్, కంప్యూటర్స్, డాగ్ స్క్వాడ్ , ప్రొఫెషనల్ ఫోటోగ్రఫీ, ఎక్స్ ప్లోజింగ్ ,నార్కోటిక్, ఫింగర్ ప్రింట్స్, ఫోరెన్సిక్ మెడిసిన్ , తదితర అంశాల కోసం ఎంపికలు నిర్వహించడం జరిగిందిలి. ఈ ఎంపికలు మూడు రోజులపాటు నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా చట్టాలను సైన్సుు ఇన్వెస్టిగేషన్ టూల్ గా మార్చుకోవడం కోసం తమను తాము మెరుగుపరుచుకుని ఉత్తమ ప్రతిభ కనబరచడం కోసం తద్వారా కన్విన్షన్ పెంచడం కోసం ఈ పోటీలు ఉపయోగపడతాయని తెలిపారు.ఇందులో మంచి ప్రతిభ కనబర్చిన వారిని రాష్ట్ర స్థాయిలో జరిగే డ్యూటీ మీట్ కార్యాక్రమానికి పంపడం జరుగుతుంది అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యాక్రమంలో నిజామాబాద్ అదనపు డి.సి.పి (అడ్మిన్) బస్వారెడ్డి, అదనపు డి.సి.పి ( ఎ .ఆర్ ) రామ్ చందర్ రావ్, సి.సి.ఎస్. ఎ.సి.పి నాగవేంద్ర చారీ, జగిత్యాల్ , నిజామాబాద్ , నిర్మల్ , అదిలాబాద్ సి.ఐల ఎ,ఎస్.ఐలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనుల ప్రగతిపై జిల్లా కలెక్టర్ సమీక్ష..

(మొదటి పేజి తరువాయి)

నిర్చయంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో ఆయన మాట్లాడారు. అదేవిధంగా వన మహోత్సవం, సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం చేపడుతున్న ముందస్తు చర్యలు, ఎల్ఆర్ఎస్ ద్వారా ప్లాట్ల క్రమబద్ధీకరణ దరఖాస్తులకు అనుమతుల మంజూరు తదితర అంశాలపై అధికారులతో సమీక్ష జరిపారు. ఒక్కో వార్డు వారిగా ఆయా అంశాలలో ప్రగతిని సమీక్షించిన కలెక్టర్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ప్రగతి ఆశించిన స్థాయిలో లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. 617 మందికి ఇళ్లను మంజూరు చేయగా కేవలం 1083 మాత్రమే గ్రౌండింగ్ జరిగాయని అధికారులు వార్డ్ ఆఫీసర్ల పనితీరును ఆక్షేపించారు. పరిస్థితి ఇలాగే ఉంటే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల లక్ష్యాన్ని ఎలా సాధిస్తారని ప్రశ్నించారు. అలసత్వ వైఖరిని వీడాలని క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఇళ్లను నిర్మించుకునేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని సూచించారు. అవసరమైతే ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యుల సహకారం తీసుకోవాలని అన్నారు. ఇల్లు మంజూరు అయిన ప్రతి ఒక్కరూ నిర్మాణాలు చేపట్టేలా అవసరమైన తోడ్పాటు అందించాలని, ఏమైనా ఇబ్బందులు ఉంటే వాటిని పరిష్కరించాలని కలెక్టర్ దిశా నిర్దేశం



చేశారు. ఆర్థిక స్తోమత లేని లబ్ధిదారులకు మెప్మా ఆధ్వర్యంలో రుణాలు ఇప్పించేలా చొరవ చూపాలని చెప్పారు. ఒకవేళ ఎవరైనా మహిళా సంఘాలలో సభ్యులుగా లేనట్లయితే వారిని సభ్యులుగా చేర్పించి రుణాలు మంజూరయ్యేలా కృషి చేయాలన్నారు. ఇప్పటికే సభ్యులుగా ఉన్న వారికి మూడు రోజులలో కొత్తగా సభ్యత్వం కల్పించే వారికి వారం వ్యవధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం లక్ష రూపాయల వరకు రుణాలు మంజూరయ్యేలా చూడాలన్నారు. తాను వచ్చేవారం మళ్లీ సమీక్ష నిర్వహిస్తానని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ప్రగతి కనిపించాలని స్పష్టం చేశారు. కాగా పచ్చదనాన్ని పెంపొందిస్తూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు వీలుగా ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తూ చేపడుతున్న వన మహోత్సవ కార్యక్రమం విజయవంతం అయ్యేలా ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ హితవు పలికారు. నర్సరీలలో మొక్కలు పంపిణీకి సిద్ధంగా ఉంచాలని వాటిని నాటి పరిరక్షించేలా అనువైన ప్రాంతాలను గుర్తించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని చెప్పారు. నివాస ప్రాంతాల నడుమ ఖాళీ ప్రదేశాలలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని సూచించారు. దోమల వ్యాప్తిని నిరోధించేందుకు మురికి గుంతలలో ఆయిల్ బాల్స్ వేయాలని మంచి నీటితో కూడిన వనరులలో గంబుషియా చేప పిల్లలు వదలాలని అన్నారు. ప్రతి శు క్రవారం అన్ని నివాస ప్రాంతాల్లో, వ్యాపార వాణిజ్య సంస్థలలో విధిగా డ్రై డే పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా మలేరియా విశ్వ జ్వరాలు వంటి పాజిటివ్ కేసులు నమోదైతే పరిసర ప్రాంతాల్లో దోమల నివారణ మందులు పిచికారి చేయించాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లా మలేరియా నియంత్రణ విభాగం అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్, ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజు తదితరులు ఉన్నారు.

# ఫోక్సో కేసు నిందితునికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి** నేరాలకు పాల్పడిన వారికి జైలు శిక్ష తప్పదని ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు.ఆయన బుధవారం విలేకరులకు ప్రెస్ నోట్ విడుదల చేశారు.ఈ సందర్భంగా మాట్లాడారు 2022 సంవత్సరంలో లింగంపేట మండలంలోని ముస్తాపూర్ గ్రామానికి చెందిన మైనర్ బాలికను లింగంపేట మండలం గాంధీ నగర్ గ్రామానికి చెందిన అక్కరేని శ్రీకాంత్ వయసు 20 సంవత్సరాలు వృత్తి ట్రాక్టర్ డ్రైవర్ ముస్తాపూర్ గ్రామంలో పనిచేస్తుండగా మైనర్ బాలిక తో పరిచయం ఏర్పాటు చేసుకున్నాడు,ఆమెను ప్రేమిస్తున్నానని మాయమాటలు చెప్పి ఫోన్ నెంబర్ తీసుకొని మాట్లాడుతూ ఆమెను వేధించేవాడు.2021 జులై 2 న రాత్రి 10 గంటల సమయంలో బయటకు రమ్మని చెప్పి బైక్పై మేడ్చల్ జిల్లా దబిల్పూర్ వద్దకు తీసుకువెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడు.బాలిక ఇంటి వారు తమ కూతురు కనిపించడం లేదని లింగంపేట్ పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేసిన విషయాన్ని తెలుసుకున్న నిందితుడు 2021 జూలై 6 న బాలికను లింగంపేట్ పోలీస్ స్టేషన్ ముందు వదిలి పరారయ్యాడు.ఇట్టి విషయంలో సరియగు సాక్ష్యాలు సేకరించి నేరస్తుడిని అప్పటి ఎల్లారెడ్డి డిఎస్పి శశాంక్ రెడ్డి, లింగంపేట్ ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో అరెస్టు చేసి రిమాండ్ కు తరలించి కోర్టు వాదనను వినిపించి కేసులు సాక్షలను విచారించి సాక్షలను పరిశీలించి కేసు రుజువు



కావడంతో కామారెడ్డి జిల్లా సెషన్ కోర్ట్ న్యాయమూర్తి వరప్రసాద్ నిందితునికి 20 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష,60 వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కేసును సరైన పద్ధతిలో విచారణ చేసిన పోలీస్ తరఫున వాదనలు వినిపించిన పీపీ శేషను అప్పటి ఎల్లారెడ్డి డి.ఎస్.పి శశాంక్ రెడ్డి,లింగంపేట ఎస్సై శ్రీకాంత్,కాస్త ఎల్ఈడి డిఎస్పి శ్రీనివాసరావు,లింగంపేట్ ఎస్ఐ వెంకట్రావు,కోర్టు లైజెనింగ్ ఆఫీసర్ ఎస్సై రాజయ్య,ఏఎస్ఐ రామేశ్వర్ రెడ్డి,సిడిఓ సాయిలు,లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# అంగన్వాడి కేంద్రాల ద్వారా పౌష్టికాహారాన్ని అందించాలి

(మొదటి పేజి తరువాయి)

అందించాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలను విసిట్ చేసేటప్పుడు చిన్నారులు హాజరు శాతం తక్కువగా ఉంటుందని ఇకనుండి అంగన్వాడి కేంద్రాల్లో రిజిస్టర్ అయిన పిల్లలందరూ తప్పకుండా అంగన్వాడి కేంద్రాలకు వచ్చేలా జిల్లా సంక్షేమ అధికారి, సిడిపిఓలు, సూపర్వైజర్లు ప్రతిరోజు అంగన్వాడి కేంద్రాలను విజిట్ చేయాలని అలాగే అంగన్వాడి కేంద్రాల్లో గుర్తించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు రావాలని అన్నారు. అసంపూర్తిగా ఉన్న అంగన్వాడి భవనాల నిర్మాణం మరియు వాటర్, ఎలక్ట్రిసిటీ, టాయిలెట్స్ మొదలగు పనుల గురించి చర్చించి ఆయా నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ శాఖల అధికారులను ఆదేశించారు. వివిధ సందర్భాలలో గృహహింసకు గురైన మహిళలకు సఖి కేంద్రం ద్వారా సేవలు అందించాలని, అనాధ పిల్లల దత్తత, వివిధ సందర్భాల్లో రిస్కు చేసిన బాలలకు సంరక్షణ చర్యలు తీసుకోవాలని, న్యూట్రిషన్ రిహాబిలిటేషన్ సెంటర్లో చిన్నారులకు సౌకర్యాలు మెరుగుపరచాలని, దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీకి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్, డి ఎం అండ్ హెచ్ వో చంద్రశేఖర్, ఈ ఈ పిఆర్, విద్యుత్తు. ఆర్డబ్ల్యూఎస్ అధికారులు,సిడిపిఓలు, సూపర్వైజర్లు, మహిళా%చీ% మరియు శిశు సంక్షేమశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు

(మొదటి పేజి తరువాయి)

పడుతుందని అన్నారు. ఈ దిశగా పోలీస్, ఆర్ అండ్ బీ, రోడ్ ట్రాన్స్పోర్ట్ తదితర శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. ఇప్పటికే కొన్ని బ్లాక్ స్పాట్ల వద్ద చర్యలు చేపట్టిన ఫలితంగా 2023 సంవత్సరం నుండి పోలిస్తే రోడ్డు ప్రమాదాలు తగ్గుతూ వస్తున్నాయని అన్నారు. అయితే మరింత మెరుగైన చర్యలు తీసుకోవాలని, తద్వారా విలువైన నిండు ప్రాణాలు కాపాడినట్లు అవుతుందని సూచించారు. మూల మలుపులు, కల్వర్టులు, ఎత్తుపల్లాలు, రోడ్డు నిర్మాణం సరిగా లేకపోవడం వంటి వాటిని సరిచేసేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో వాహనదారులను అప్రమత్తం చేసేలా సైన్ బోర్డులు, లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా చర్యలు విధిగా పాటించేలా నిబంధనల పట్ల స్పష్టమైన అవగాహన కల్పించేందుకు విస్తృత చర్యలు చేపట్టాలన్నారు. నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ పట్టణాల్లోని ముఖ్య కూడళ్లు, ప్రధాన మార్గాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా, ప్రమాదాలు జరుగకుండా ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. రోడ్లను ఆక్రమించుకుని బోర్డులు వంటి వాటిని ఏర్పాటు చేసిన దుకాణ యజమానులకు నోటీసులు జారీ చేసి వాటిని తొలగించాలని, రోడ్లపై వాహనాలు పార్కింగ్ చేయకుండా చూడాలన్నారు. ప్రధాన రహదారులపై ధాన్యం, మొక్కజొన్న వంటి వ్యవసాయ పంటలను ఆరబెడుతుండడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నందున రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. జాతీయ రహదారులు, ప్రధాన మార్గాలలో ఎక్కడబడితే అక్కడ వాహనాలు నిలుపకుండా పర్యవేక్షణ జరపాలని అన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, రెడ్ క్రాస్ ప్రతినిధి బుస్సా ఆంజనేయులు పాల్గొన్నారు.

## పరుమల్ల తాండను సందర్శించిన వైద్య సిబ్బంది


**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండలంలోని పరుమల్ల తాండ డెంగ్యూ కేసు అమ్మాయి ఆరోగ్య పరిస్థితిని వైద్యాధికారి రాంబాయి తెలుసుకున్నారు. బుదవారం పరుమల్ల తండాను వైద్య సిబ్బందితో సందర్శించారు.జూన్ నెల 27 డెంగ్యూ వచ్చిన అమ్మాయిని లింగంపేట్ కు తరలించి ఆరోగ్య కేంద్రంలో చికిత్సలు నిర్వహించి ఆరోగ్య పరిస్థితి మెరుగు పడడంతో డెంగ్యూ కేసు అమ్మాయిని ఇంటికి పంపించారు.మళ్ళి ఆమె ఆరోగ్య పరిస్థితి ఎలావుందని తెలుసుకున్నారు. ఎలాంటి వ్యాధుల బారిన పడకుండా ఇంటి పరిసరాలు శుభ్రం చేసుకోవాలని వారికి సూచించారు.ఇంటి పరిసరాలు చుట్టు నిల్వ నీరు ఉండకుండా పరిసరాలు శుభ్రంగా పెట్టుకోవాలని పేర్కొన్నారు. వీరివెంట వైద్య సిబ్బంది ఉన్నారు.



# సివిల్ సప్లై హమాలీల సమ్మె నోటీస్ మార్కెడ్ కార్యాలయంలో అందజేత

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




ఈరోజు కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో. 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె భాగంగా సివిల్ సప్లై అధికారి భిక్షపతి కి సమ్మె నోటీసు ఇచ్చిన ఏఐటీయూసీ. సివిల్ సప్లై హమాలి నాయకులు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ. కామారెడ్డి జిల్లా కార్యదర్శి పి బాలరాజు మాట్లాడుతూ దేశవ్యాప్త సార్వత్రికసమ్మె 9వ తేదీన భారతదేశంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నామని ఈ సమ్మెకు అన్ని కార్మిక సంఘాలు ప్రజాసంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని అలాగే సివిల్ సప్లై అమాలి కామారెడ్డి జిల్లా కామారెడ్డి ఎల్లారెడ్డి దోమకొండ సదాశివ నగర్ బాన్సువాడ బిచ్కుంద పిట్లం 7 ఎమ్మెల్యేస్ పాయింట్స్ ఈ సమ్మెలో పాల్గొంటారని ఆయన అన్నారు. ఈ సమయం కార్మికులకు కనీస వేతనాలు పని భద్రత పిఎఫ్ ఈఎస్ఐ మరియు మహిళా కార్మికులకు పని భద్రత అట్లాగే జిల్లాలో సొంత గోదాములు నిర్మించాలని గోదుమల దగ్గర కార్మికులకు వర్షానికి ఎండకు సరైన సౌకర్యాలు కల్పించాలని ఆయన అన్నారు. అలాగే సివిల్ సప్లై అమాలీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని. 50 సంవత్సరాలు నిండిన కార్మికులకు పెన్షన్ విధానం ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ప్రమాదవశాత్తు చనిపోయిన కార్మికులకు ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వం ఇవ్వాలని ఎనిమిది గంటల నుండి పని 12 గంటలు పెంచుతున్న పనిభారాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రైవేటు రంగాలకు వ్యవసాయ రంగం కూడా కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడానికి కేంద్ర ప్రభుత్వము అడుగులు ముందుకు వేస్తుందని అందులో భాగంగా అన్ని రంగాలు 9వ తేదీన జరిగే దేశభక్త సమ్మెను విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అమాలి ఏఐటీయూసీ అనుబంధం. సంఘం జిల్లా అధ్యక్షులు. ఎల్ దశరథ్ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి బాలరాజు సివిల్ సప్లై హమాలీ కామారెడ్డి జిల్లా నాయకులు బాజీ మైపాల్ భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏఆర్ డీఎస్పీ యాకూబ్ రెడ్డి కి జిల్లా పోలీసుల తరపున ఘన వీడ్కోల

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



హైదరాబాద్ కమిషనరేట్‌కు వెళ్లనున్న ఏఆర్ డీఎస్పీ యాకూబ్ రెడ్డి , జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ ఆదేశాల మేరకు, బుధవారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అదనపు ఎస్పీ కె. నరసింహ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, డీఎస్పీ ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఏఆర్ డీఎస్పీగా యాకూబ్ రెడ్డి అత్యుత్తమ సేవలు అందించారు. ఎన్నికల సమయంలో పార్లమెంట్, ఎమ్మెల్సీ మరియు పోటీ పరీక్షల సందర్భాల్లో భద్రత ఏర్పాట్లను విజయవంతంగా నిర్వహించారు. ఆయన శ్రద్ధ, నిబద్ధత, అంకితభావం పోలీస్ విభాగానికి మంచి పేరు తెచ్చాయి. ప్రభుత్వ ఉద్యోగంలో బదిలీలు సర్వసాధారణం అయినా, ఎక్కడ పనిచేసినా వృత్తి ధర్మాన్ని పాటిస్తూ సేవలందించడం యాకూబ్ రెడ్డి చూపిన మంచి ఉదాహరణ" అని ప్రశంసించారు. ఈ సందర్భంగా డీఎస్పీ యాకూబ్ రెడ్డి మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో ఏఆర్ విభాగం లో ఒక సంవత్సరం పాటు సేవలందించడం నాకు ఎంతో సంతృప్తికరంగా అనిపిస్తోంది. ఈ సమయంలో పోలీస్ అధికారుల సహకారం మరువలేనిది. జిల్లాలో యువశక్తితో, స్పష్టమైన విజన్‌తో పోలీస్ వ్యవస్థను ముందుకు నడిపిస్తున్న జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ నేతృత్వంలో పని చేయడం నా వృత్తి జీవితంలో గర్వకారణంగా నిలిచింది. ఆయన అందించిన మార్గదర్శనం, ప్రోత్సాహం జీవితాంతం గుర్తుండిపోయే అనుభవం అని డిఎస్పి అన్నారు ఈ వీడ్కోలు కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ తిరుపయ్య, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సంతోష్ కుమార్, నవీన్ కుమార్, కృష్ణ, పీసీఆర్ సీఐ శ్రీధర్, ఆర్ఐలు, ఎస్ఐలు మరియు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల పని తీరును మెరుగు పర్చుకోవాలి

**- పోలీస్ కమిషనర్ సాయి చైతన్య**

**సూర్య - మోపాల్**




మారుతున్న కాలానికి అనుగుణంగా పోలీస్ లు తమ పని తీరును మరింత మెరుగుపర్చుకోవాలని సీపీ సాయి చైతన్య పేర్కొన్నారు. నగరం లోని సీపీ కార్యాలయంలో జోన్ -2, బాసర లెవల్ పోలీస్ డ్యూటీ మీట్ - 2025,ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సైన్స్ ను ఇన్వెస్టిగేషన్ టూల్స్ గా మార్చుకునేందుకు పోలీసులు తమను తాము మెరుగు పరుచుకోవాలని సూచించారు. పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహించడం ద్వారా పనిలో పోటీతత్వం పెరుగుతుందని అన్నారు. ఇన్వెస్టిగేషన్ స్థాయిలు పెరుగుతాయని పేర్కొన్నారు. పోలీస్ డ్యూటీ మీట్ - 2025లో నిజామాబాద్, జగిత్యాల్, నిర్మల్, ఆదిలాబాద్, పోలీస్ అధికారుల సిబ్బందికి పోటీలు నిర్వహించారు. సైంటిఫిక్, ఫింగర్ ప్రింట్ ఫోరెన్సిక్ ఇన్వెస్టిగేషన్, కంప్యూటర్స్, డాగ్ స్క్వాడ్స్, ప్రొఫెషనల్ ఫొటోగ్రఫీ, ఎక్స్ ప్లోజివ్స్, నార్కోటిక్, ఫోరెన్సిక్ మెడిసిన్ తదితర అంశాల్లో పోటీలు నిర్వహించారు. ఈ ఎంపికలు మూడు రోజుల పాటు నిర్వహించారు. పోటీల్లో ప్రతిభకనబర్చిన వారికి రాష్ట్ర స్థాయిలో జరిగే డ్యూటీ మీట్, పంపుతామని సీపీ తెలిపారు. కార్యక్రమం లో నిజామాబాద్ అదనపు డీసీపీ (అడ్మిన్)బస్వారెడ్డి అదనపు డీసీపీ (ఏఆర్)రాంచేందర్ రావు, సీసీఎస్ ఏసీపీ నాగవేంద్ర చారి, జగిత్యాల్, నిజామాబాద్, నిర్మల్ ఆదిలాబాద్, సీఐలు, ఎసైలు పాల్గొన్నారు

# జూలై 13న నిజామాబాద్ లో ఊర పండుగ

**సూర్య - నిజామాబాద్**



ఇందూర్ సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించే ఊర పండుగను ఈ నెల 13వ తేదిన నిర్వహిస్తున్నట్లు సర్వ సమాజ ఉత్సవ కమిటీ కన్వీనర్ రాంభర్తి గంగాధర్, కార్యదర్శి బంటు రాజేశ్వర్ తెలిపారు. ఊర పండుగ, బండారు నిర్వహనపై నిజామాబాద్ లో మంగళవారం సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాలు సంవృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, చిన్న పెద్ద ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలని గ్రామదేవతలను కొలుస్తు ఊర పండుగను నిర్వహిస్తామన్నారు.

# దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**-బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్ మయి**

**సూర్య నిజాంసాగర్**



భూభారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్ మయికొ ప్పిశెట్టి అన్నారు. బుధవారం నిజాంసాగర్ వచ్చిన ఆమె స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల వివరాలను, ఎంతమందికి నోటీసులు ఇచ్చారు,ఎన్ని పరిష్కరించబడ్డాయి అని వివరాలను తహసిల్దార్ భిక్షపతికి అడిగి తెలుసు కున్నారు మండలంలో జరిగిన భూభారతి రెవెన్యూ సదస్సులో 1195 దరఖాస్తులు వచ్చాయని, వాటిలో నుండి ఇప్పటివరకు 343 మంది రైతులకు నోటీసులు ఇవ్వడం జరిగిందని,వాటిలో నుండి 17 దరఖాస్తులను ధ్రువీకరించడం జరిగిందన్నారు.ఫారెస్ట్ కు సంబంధించి 447 దరఖాస్తులు వచ్చాయని, నూతన అసైన్మెంట్ కోసం 156 దరఖాస్తులు, పి ఓ టి కోసం 95 దరఖాస్తులు, సాదా బైనామా కోసం 94 దరఖాస్తులు రాగా మిగతావి పౌతి, పట్టా పాస్ బుక్ లలో సర్వే నంబర్ల మిస్సింగ్ లు పట్టాదారు పాస్ బుక్ లలో పేర్లు తప్పుగా పడటంతో కరెక్షన్ కోసం దరఖాస్తులు వచ్చాయ న్నారు. భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన అన్ని దరఖాస్తులను క్షుణ్ణ ంగా పరిశీలించి రైతుల సమస్యలు తీర్చేందుకు చర్యలు తీసుకోవాలని ఆమె తహసిల్దార్ కు, రెవెన్యూ సిబ్బందికి సూచించారు. సమావేశంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ సాయిలు, సీనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్, కంప్యూటర్ ఆపరేటర్ ప్రవీణ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ

**సూర్య- బిక్కనూర్**



టీపీసీసీ జనరల్ సెక్రెటరీ, ఆదిలాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి మానవత్వాన్ని చాటుకున్నారు. బుధవారం బోధ్ మండల శివారులో రోడ్డు ప్రమాదం సంభవించగా అటువైపుగా వెళ్తున్న ఇంద్రకరణ్ రెడ్డి వెంటనే స్పందించి గాయపడిన వారిని తన కారులో బోధ్ ఆసుపత్రికి తరలించి మానవత్వాన్ని చాటుకున్నాడు. ఈ సందర్భంగా అక్కడి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనను అభినందించారు.

# ఎరువుల వాడకంపై రాష్ట్ర స్థాయి సదస్సు

**-పాల్గొన్న తిమ్మాపూర్ మాజీ సర్పంచ్**

**సూర్య- బాన్సువాడ రూరల్**




హైదరాబాదులో ఎరువుల వాడకంపై బుధవారం రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించారు. బాన్సువాడ నియోజకవర్గం తిమ్మాపూర్ గ్రామ మాజీ సర్పంచ్, కామారెడ్డి జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు కమ్మ సత్యనారాయణ పాల్గొన్నారు. హైదరాబాదులోని అశోకా హోటల్లో ఇఫ్కో ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. నానో, యూరియా కాంప్లెక్స్ ఎరువుల వాడకం గురించి రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించారన్నారు. సదస్సులో ఆల్ ఇండియా రైతు సమాఖ్య సిఫా అధ్యక్షులు చెంగల్ రెడ్డి, రాష్ట్ర ఇఫ్కో మేనేజర్ కృపా శంకర్,శాస్త్రవేత్తలు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

# వన మహోత్సవంలో భాగంగా

**సూర్య బీబీపేట్**



బుధవారం నాడు ఎంపీడీఓ పూర్ణ చంద్రదయ కుమార్ మాట్లా డుతూ వన మహోత్సవం భాగంగా 2025 సంవత్సరానికి గాను 44 వేల మొక్కలు నటడం జరుగుతుంది. అని అన్నారు.22 వేల మొక్కలు ప్రతి ఇంటికి ఆరు మొక్కలు చొప్పున ఐకెపి ద్వారా వివో అధ్యక్షుల ద్వారా ఇవ్వబడును, అలాగే అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, స్కూళ్లలో గ్రామంలో ఉన్న ఇరువైపులా రోడ్లకు, ఇంటర్నల్ రోడ్లకు గాను కమ్యూనిటీ బండ్ ఉపాధి హామీ ద్వారా మొక్కలు ఇవ్వబ డును. దీనిలో భాగంగా మండలంలో రెండు విబిపి సైట్లను గుర్తించడం జరిగింది. బీబీపేట్ లో పోలీస్ స్టేషన్ దగ్గర 400 మొక్కలు మరియు ఉప్పరపల్లి సబ్ స్టేషన్ నందు 400 మొక్కలు విబిపి ప్లాంటేషన్ చేయ బడును. ఇట్టి వన మహోత్సవం అందరు పంచాయతీ సెక్రటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఐకెపి సిబ్బంది, అందరు మండల స్థాయి అధికారులు గ్రామ స్థాయి అధికారులు సహకారం అందించి విజయవంతం చేయగలరు అని అన్నారు.

# విద్యార్థులకు నోట్ బుక్స్ బ్యాగ్ పంపిణీ

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండలం కేంద్రంలోని ఉర్దూ ఓల్డ్ ప్రైమరీ పాఠశాలలో మంగళవారం జమాత్ ఇస్లామీ హింద్ బాల్కొండ శాఖ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ బ్యాగ్ విద్యార్థులకు పంపిణీ కార్యక్రమం చేపట్టారు, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జమాత్ ఇస్లామీ హింద్ జిల్లా అధ్యక్షుడు ముహమ్మద్ మంజూర్ మొహియుద్దీన్, స్టేట్ సెక్రటరీ ఎంఎన్ బేగ్ జాహిద్, మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ చేతుల మీదుగా విద్యార్థులకు బ్యాగ్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థులు ఉన్నంత చదువులు చదివి ఉన్నంత స్థాయికి ఎదగాలని అన్నారు, ప్రతి విద్యార్థి ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తిగా తీసుకొని చదవాల న్నారు, ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు రుక్సయ్య బేగం, వసీం భాను, జమాత్ ఇస్లామీ హింద్ బాల్కొండ శాఖ అధ్యక్షుడు సయ్యద్ శంషొద్దీన్, కాంగ్రెస్ మైనారిటీ సీనియర్ నాయకులు మొహమ్మద్ యునుస్, మర్కస్ కమిటీ క్యాషియర్ సయ్యద్ షా హేబ, ఎండి నిహారుద్దీన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన రాష్ట్ర కోపరేటివ్ యూనియన్ చైర్మన్

**సూర్య ఏర్గట్ల**



నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండలంలోని తడపాకల గ్రామంలోని జింక అన్వేష్, జింక అనిల్ వాళ్ళ తండ్రిగారు ఆరోగ్యం బాగాలేక మరణించినందున వారి కుటుంబాన్ని రాష్ట్ర కోఆపరేటివ్ యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి బుధవారం రోజు వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఏర్గట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సోమదేవరెడ్డి, బాల్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆరెం గంగా ప్రసాద్, ఏర్గట్ల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రేండ్ల రమేష్, మాజీ జెడ్పిటిసి గుల్లె రాజేశ్వర్, కాంగ్రెస్ నాయకులు తుపాకుల శ్రీనివాస్ గౌడ్, మునీర్, సాంశాన్, గజేందర్, రొక్కేడ సంజీవ్, దొబ్బల మహేష్ పాల్గొన్నారు.

# న్యాయం జరిగే వరకు పోరాటం

**- కల్లు గీత కార్మికుడు విటల్ గౌడ్**



**సూర్య- బాన్సువాడరూరల్**

కల్లు లైసెన్స్ ఇవ్వకుండా అధికారులు ఇబ్బందులు గురి చేస్తున్నారని, న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తానని కల్లుగీత కార్మికుడు విట్టల్ గౌడ్ అన్నారు. బుధవారం బాన్సువాడ మండలంలోని మొగులాన్ పల్లి గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తన సొంత భూమిలో 15 సంవత్సరాల క్రితం 1200 ఈత మొక్కలు నాటానని,ప్రస్తుతం ఈతకు వచ్చాయని అన్నారు. హరిత హారంలో భాగంగా 2015లో అధికారులు 500 ఈత మొక్కలు ఇచ్చారని, 2009లో 700 ఈత మొక్కలు డబ్బులు వెచ్చించి తెచ్చి నాటానన్నారు. గ్రామంలో ఒకేఒక్క గౌడ కుటుంబం ఉందని, గ్రామ పంచాయతీ నుంచి తీర్మానం తీసుకుని దరఖాస్తు చేస్తున్నప్పటికీ అధికారులు కనికరించడం లేదన్నారు. అబ్కారి అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. చెట్టు ఎక్కరాని వారికీ కూడా సీఐ లైసెన్సులు ఇచ్చారని, ఈతవనాలు పెంచి, చెట్లు గీసే అర్హత ఉన్నా లైసెన్స్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయాడు. కల్తీ కల్లును ప్రోత్సహించనని, లైసెన్స్ ఇస్తే స్వచ్ఛమైన నీరా అమ్ముకుని జీవిస్తానని తెలిపారు. న్యాయం జరిగే వరకు ధర్నా కార్యక్రమాలు చేపడతానన్నారు. సమావేశంలో హరిదాస్, విట్టల్ సింగ్, రాజ మహారాజ్, సవాయి సింగ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో సమస్యలు పరిష్కరించాలి

**సూర్య- బాన్సువాడరూరల్**



అంగన్వాడి కేంద్రాల్లో పేరుకు పోయిన సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఖలీల్ అన్నారు. బుధవారం అంగన్వాడి కేంద్రా ల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూసబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం కార్యాలయ సిబ్బం దికి వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకున్నా ముందుఅంగన్వాడీ టీచర్లను సొంత బిడ్డల్లా చూసుకుంటామని హామీఇచ్చి ఇప్పటి వరకు ఏఒక్క హామీ పరిష్కరించలేదని పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో ఆయాలు లేరని,10 సంవత్సరాల నుంచి వంట పాత్రలు లేవ న్నారు. పక్కా భవనాలు లేవని, మరుగు దొడ్లు, నీటి సౌకర్యం లేక అంగ న్వాడి టీచర్లు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. 80 మంది అంగన్వాడి టీచర్లు పదవి విరమణ పొందారని, ఆ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి ప్రాజెక్టు అధ్యక్షురాలు మహా దేవి, అంగన్వాడీ కార్యకర్తలు శివగంగ, సెక్టర్ లీడర్ రేణుక, గౌరమ్మ, శివ జ్యోతి, సవిత పాల్గొన్నారు.

## వన మహోత్సవంలో పెద్ద ఎత్తున మొక్కలను నాటాలి

**- ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి**

**సూర్య- బిక్కనూర్**



వనమహోత్సవంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి చెప్పారు. బుధవారం మండలంలోని స్థానిక బి టి ఎస్ వద్ద ఉన్న తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని దక్షిణ ప్రాంగణంలో వన మహోత్సవంలో భాగంగా క్యాంపస్ ఆవరణలో చెట్లు నాటేందుకు ఈజీఎస్ సిబ్బంది తీస్తున్న గుంతలను ఆయ న పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు పట్టేంత సైజులో గుంతలను తీయాలని, ఈజీఎస్ అధికారుల సూచనలను పాటించి గుంతలను తీయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రాధిక, సౌత్ క్యాంప స్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్ రెడ్డి, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు

## కామారెడ్డి జిల్లా కేంద్రంలో జగన్నాథ రథయాత్ర


**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి పట్టణంలో బుధవారం రోజు,జరిగిన జగన్నాథ రథయాత్రలి 3లిమూడోవ, మహోత్సవం, ఇస్కాన్ కామారెడ్డి వారి ఆధ్వర్యంలో రథ యాత్ర పాత సాయిబాబా మందిరం నుంచి ప్రారంభమై జీవధాన్ రోడ్డు నిజాంసాగర్ చౌరస్తా నుండి మొదలుకొని మునిసిపల్ రైల్వే కమాన్ మీదుగా స్టేషన్ రోడ్డు సుభాష్ రోడ్డు తిలక్ రోడ్డు జెపిఎన్ రోడ్డు రామారెడ్డి చౌరస్తా మీదుగా శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయం వరకు పురవీధుల వెంట భక్తులు హరే రామ హరే కృష్ణ కీర్తనలతో,నృత్య కోలాటాలతో, స్వామివారి శ్రీ జగన్నాథ రథయాత్ర అంగరంగ వైభవంగా కన్నుల పండుగ కొనసాగింది. ఈ కార్యక్రమానికి ఇస్కాన్ బరోడా మందిర అధ్యక్షులు బాగా ఘోష్ ప్రభు జి, పాల్గొన్నారు.

## మున్నూరుకాపు యువత జిల్లా సోషల్ మీడియా కన్వినర్ గా సుధీర్ కుమార్ నియామకం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మున్నూరుకాపు ఫంక్షన్ హాల్ లో బుధవారం మున్నూరుకాపు సంఘం తెలంగాణ, మున్నూరుకాపు యువత, మున్నూరుకాపు సోషల్ మీడియా సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యవర్గం ఎన్నికలలో బాన్సువాడ కి చెందిన జీ. సుధీర్ కుమార్ కామా రెడ్డి జిల్లా సోషల్ మీడియా కన్వినర్ గా నియామతులయ్యారు. ఈ సందర్భంగా ఆయనకి రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జ్ నీలం సంజీవ్ పటేల్, మున్నూరు కాపు యువత రాష్ట్ర అధ్యక్షులు బండి సంజీవ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ., జిల్లాలోని మున్నూరుకాపు రైతుల కోసం, విద్యార్థుల హాస్టల్స్ కొరకు, బీసీ రిజర్వేషన్ల పెంపు కొరకు పోరాడతానని, కాపు జాతి ఎదురుకొంటున్న సమస్యల పరిష్కారానికి పాటు పడుతానని, కామారెడ్డి జిల్లాలోని బీసీ హాస్టల్స్ లో విద్యార్థులకు సరైన న్యాయం జరిగేలా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వనవల ప్రవీణ్ కుమార్, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఇమ్మిశెట్టి మోహన్, యువత రాష్ట్ర కార్యదర్శిలు డోంగ్లి శ్రీనివాస్, నూతన కార్యవర్గ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## దీర్ఘకాలిక వ్యాదులు రాకుండా అప్రమత్తంగా ఉండాలి

**-జిల్లా క్షయ నివారణ అధికారి రాధిక**

**సూర్య,లింగంపేట్**



దీర్ఘకాలిక వ్యాదులు రాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా క్షయ నివారణ అధికారి రాధిక అన్నారు.ఆమె బుదవారం లింగంపేట్ మండలంలోని జగదాంబ తండాలో టీబీ,ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు క్షయ,మధుమేహం,రక్తపోటు,ఏచ్ఐవి వ్యాధులపట్ల జాగ్రత్త పడాలన్నారు.తండాలో 87 మందికి వైద్య చికిత్సలు నిర్వహించి రక్త పరీక్షలు చేసి ల్యాబ్ కు పంపడం జరిగిందన్నారు.అంతరం డాక్టర్స్ డేను పురస్కరించుకుని వైదులకు ఎంపీడీవో నరేష్ శాలువలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఏయిడ్స్ నియంత్రణ,అధికారి చల్ల సుధాకర్,ఎపియం శ్రీనివాస్,వైద్య సిబ్బంది ఫరిదా,సరస్వతి,హిమచందన,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం.. వ్యక్తి మృతి

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర శివారులో 44వ జాతీయ రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మెదక్ జిల్లా రామాయంపేట మండలంలోని అక్కన్నపేట గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ(54) అనే వ్యక్తి తన స్వగ్రామం నుండి వస్తుండగా కంటైనర్ వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని శవాన్ని పంచనామా నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. కాగా మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## సొసైటీ ఆధ్వర్యంలో నూతన రైతులకు రుణాలు అందజేత

**సూర్య- బిక్కనూర్**



అంతర్జాతీయ సహకార వారోత్సవాలలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని స్థానిక సింగిల్ విండో సొసైటీ కార్యాలయ ఆవరణలో సొసైటీ చైర్మన్ గంగల భూమయ్య ఆధ్వర్యంలో వారోత్సవాలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో పెద్ద ఎత్తున మొక్కలను నాటారు. అనంతరం సొసైటీలో సభ్యత్వం ఉన్న 26 మంది నూతన రైతులకు స్వల్ప కాలిక రుణాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు ముచ్చర్ల రాజిరెడ్డి, డైరెక్టర్లు మద్దూరి నర్సింలు, అంబల్ల మల్లేశం, జెపి వెంకట్ గౌడ్, పోచయ్య, సొసైటీ ఇన్చార్జ్ సీఈవో రవి కిరణ్ రైతులు పాల్గొన్నారు.

## మొక్కలు ప్రదేశాన్ని పరిశీలించిన డీఆర్డీఓ

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలోని గుండారం గ్రామాన్ని బుధవారం డీఆర్డీఓ సురేందర్ సందర్శించారు. వనమహోత్సవాల సందర్భంగా గ్రామంలో వివిధ ప్రాంతాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కమ్యూనిటీ సోఫిట్స్, ఇండివిజువల్ సోఫిట్స్ పరిధిలో మొక్కలు నాటాలని గ్రామస్థులకు సూచించారు. ముఖ్యంగా ఏవిన్యూ ప్లాంటేషన్లో ఖాళీ ఉన్న చోట్లను గుర్తించి అక్కడ మొక్కలు నాటాలని, పర్యావరణాన్ని హరితవనంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ చొరవ తీసుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే గ్రామాల్లో నీటి సంరక్షణకు దోహదపడేలా ఫార్మ్ ఫండ్లు ఉపయోగించి చెక్డ్యామ్లు నిర్మించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, సర్పంచ్లు, గ్రామసభ్యులు పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణలో గ్రామస్థుల భాగస్వామ్యం ఎంతో అవసరమని డీఆర్డీఓ తెలిపారు.

## దంత వైద్యునికి ఘన సన్మానం

**సూర్య -బాన్సువాడ రూరల్**



వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని పిఆర్టి యు ఆధ్వర్యంలో బాన్సువాడ పట్టణంలోని రుక్మిణి దంత వైద్యశాల డాక్టర్ జీవన్ ను ఘనంగా సన్మానించారు. పి ఆర్ టి యు సంఘానికి కొన్ని సంవత్సరాలుగా టేబుల్ క్యాలెండర్ అందిస్తూ తన వంతు సహాయ సహకారాలు జీవన్ అందిస్తు న్నారు. సంఘానికి ఆర్థికంగా చేయూతనిస్తున్న దంత వైద్యులు జీవన్ ను పిఆర్టియు జిల్లా అధ్యక్షులు కుశాల్ ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కుషాల్ మాట్లాడుతూ మన జీవితాలను కాపాడే దేవదూ తలు వైద్యులన్నారు.వారి సేవ, త్యాగం, కష్టం మాటల్లో చెప్పలేనిదన్నారు. వైద్యులు చేసే సేవలు మాటలను చెప్పలేము అని కొనియాడారు. కార్యక్ర మంలో రాష్ట్ర బాధ్యులు లక్క నరహరి, బాన్సువాడ మండలరూరల్,అర్బన్ అధ్యక్షులు నర్వ శ్రీనివాస్, మంద ప్రవీణ్ కుమార్ , ప్రధాన కార్యదర్శి లు రామకృష్ణ,సంతోష్,దాసరి రవీందర్ ,సర్వన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సహాయంతో స్వదేశానికి వచ్చిన మృతదేహం

**సూర్య కమ్మర్ పల్లి**



కమ్మర్పల్లి మండలంలోని హాసకొత్తూర్ గ్రామానికి చెందిన జుంబరత్ అన్వేష్ ఆత్మహత్య చేసుకొన్నాడు కంపెనీ వారు స్పందించక 15రోజుల నుండి చాలా యిబ్బందిపడ్డారు.ఈ విషయని చెప్పగా ఈరావత్రి అనిల్ మరియు ముత్యాల సునీల్ రెడ్డి గల్ఫ్ కన్వీనర్ బీంరెడ్డి దృష్టి కి తీసుకవెళ్లి రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో మాట్లాడి మన దేశం ఎంబసీ తో మాట్లాడి మృతదేహం త్వరగా రావడానికి వారు కృషి చేశారు.హైదరాబాద్ విమానాశ్రయం నుండి ప్రభుత్వం తరఫున ఉచితంగా అంబులెన్స్ ఏర్పాటు చేసి గల్ఫ్ మృత దేహం ఇంటికి రావడానికి ప్రభుత్వం సహాయం చేసినందుకు మృతుని కుటుంబ సభ్యులు రాష్ట్ర ముఖ్యమంత్రి కి రేవంత్ రెడ్డి కి ప్రభుత్వ నికి కృతజ్ఞతలు తెలిపారు.

# సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

## - అంగన్వాడి అండ్ హెల్పర్స్ జిల్లా అధ్యక్షురాలు కే. దేవగంగు పిలుపు

**సూర్య-మోర్తాడ్**



ఈనెల 9న జరప తలపెట్టిన సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని, అంగన్వాడి అండ్ హెల్పర్స్ సిఐటియు జిల్లా అధ్యక్షురాలు కె.దేవ గంగు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో అంగన్వాడి, ఆశా వర్కర్స్ తో బుధవారం సమా వేశం నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కొంతకాలంగా ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం, కనీసం స్పందన లేకపోవడం వల్లే, సమ్మెకు పూనుకు న్నట్లు దేవగంగు స్పష్టం చేశారు. ఈ సమ్మెలో అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్, ఆశా వర్కర్స్, మధ్యాహ్న భోజన కార్మికులు, గ్రామపంచాయతీ కార్మికులు, బీడీ కార్మికులు, పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. అన్ని రంగాలకు చెందిన కార్మికులు పాల్గొని, హక్కుల కోసం పోరాటం చేయాలని,సమ్మెలో పాల్గొని సాధించేవరకు వెనకడుగు వేసేది లేదని అన్నా రు. కార్మికులకు కనీస వేతనాలు 26 వేల రూపా యలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వా లు మారుతున్నాయి కానీ మేము న్యాయపరంగా చేస్తున్న డిమాండ్లు మాత్రం నెరవేరడం లేదని, ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలని జీతభత్యాల తో కుటుంబాలను పోషిస్తూ, అతి కఠినంగా కుటుంబాలను నెట్టుకోస్తున్నామని అన్నారు. మేము డిమాండ్ చేసేవి గొంతెమ్మ కోరికలు కావని, న్యాయపరంగా చేస్తున్నామని, మాపై దయ చూపి డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని దేవగంగు అన్నారు. సమ్మెను విజయవంతం చేయడం కోసం మండల పరిధిలో సమన్వయ కమిటీని కూడా ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కమిటీలో కన్వీనర్ గా జ్యోతి, కో కన్వీనర్ గా శాంతి, సభ్యులుగా శారద, హారిక, ప్రేమలత,లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. సమ్మెను విజయవంతం చేద్దాం హక్కులు నెరవేర్చుకుం దాం అనే నినాదంతో సమావేశం ముగిసింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకురాలు జ్యోతి, చంద్రకళ, జమున, అనురాధ, సమత, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను త్వరగా నిర్మించుకోవాలి

## -జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ఇందిరమ్మ ఇండ్లను త్వరగా నిర్మించుకోవాలని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కామారెడ్డి పట్టణ పరిధిలోని 13వ వార్డు డిగ్రీలలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ అందించి ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరుపేదలకు కూడా గౌరవంగా సొంతింటిలో నివసించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని ఈ అవకాశాన్ని లబ్ధిదారులు ఉపయోగించుకోవాలని గృహ నిర్మాణ శాఖ అధికారుల సూచనల మేరకే నాణ్యతగా త్వరగా ఇంట్లో నిర్మించుకోవాలని సూచించారు. ఎప్పటికప్పుడు నిర్మాణ పనులను పర్యవేక్షిస్తూ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారము ఇందిరమ్మ ఇండ్లు త్వరగా నిర్మించుకునేందుకు లబ్ధిదారులకు సహకారం అందించాలని హౌసింగ్ పీడీ విజయపాల్ రెడ్డిని ఆదేశించారు ఈ కార్యక్రమంలో కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి గృహ నిర్మాణ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజనుల అభివృద్ధికి ఇందిరా సౌర గిరిజన వికాస పథకం

## - జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



బుధవారం కలెక్టర్ కార్యాల యంలో జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధ్యక్షతన ఇందిర సౌర గిరిజల వికాసం పథకం పై సమావేశం జరిగి నది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్వో ఎఫ్ ఆర్ పట్టాలను కలిగి పోడు భూములను సాగు చేసుకుంటున్న గిరిజనుల పంట భూములను లాభసాటి వ్యవసాయానికి అనుకూలంగా మలిచేం దుకు ఇందిరా సౌర గిరిజల వికాసం పథకం ఎంతో తోడ్పడుతుందని అన్నారు. ఈ పథకం ద్వారా జిల్లాలో గిరిజన పోడు పట్టాలు పొందిన లబ్ధిదారులకు బోరు మోటర్, సోలార్ పంప్ సెట్లు మంజూరు చేసి వాటిని వినియోగంలోకి తీసుకువచ్చి వాటి ద్వారా కూరగా యలు, పండ్ల తోటలు సాగు చేసుకుని అభివృద్ధి చెందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లబ్ధిదారులు ఈ పథకము కొరకు సంబంధిత మండల అభివృద్ధి అధికారి కార్యాలయము నందు దరఖాస్తు చేసుకోవలసినదిగా తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అటవీశాఖ అధి కారి భోగా నికిత అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చందర్ నాయక్, కామారెడ్డి ఆర్డిఓ వీణ, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సతీష్ యాదవ్, డి ఆర్ డి ఓ సురేందర్, డిపిఓ మురళి, జిల్లా వ్యవసాయ అధికారి తిరు మల ప్రసాద్, జిల్లా ఉద్యానవన అధికారి జ్యోతి, జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా విద్యుత్ శాఖ అధికారి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# క్రీడలు జీవితాన్నే మార్చేస్తాయి

## - పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య, వెల్లడి

**సూర్య ఇందూర్**



రాష్ట్రస్థాయి ఫుట్బాల్ ఛాంపియన్షిప్ పోటీలు జిల్లా సిపి సాయి చైతన్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు జీవితాన్ని మార్చేస్తాయి ఫుట్బాల్ ఎందుకు ఆడతారు ఫుట్బాల్ అంటే ఏమిటి ఫుట్బాల్ ఒక టీం గేమ్ అంటే ఆషామాషి క్రీడాకాదు ఫుట్బాల్ టెక్నిక్ తో ఆడాల్సిన గేమ్ కాబట్టి ఫుట్బాల్ ను రోజుకు నాలుగు గంటలైనా సాధన చేసినప్పుడే ఫుట్బాల్ క్రీడా అభివృద్ధి చెందుతుంది అని అన్నారు చదువుతోపాటు క్రీడలు అవసరమని రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం 350 కోట్ల నిధులను క్రీడాభివృద్ధి కొరకు కేటాయించిందని చెప్పారు నిజామాబాద్ జిల్లాలో కోచులు లేకుండా క్రీడాకారులు జాతీయ. అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చెందుతున్నారని జిల్లాలో అర్జున అవార్డు గ్రహీతలు ఉన్నారని ఆయన అన్నారు. గెలుపొందిన క్రీడాకారులు బాధపడకుండా గెలుపు కొరకు రోజు క్రీడలను సాధన చేయాలని ఆయన చెప్పారు. గెలుపొందిన విజే తలు ప్రథమ.. రంగారెడ్డి. ద్వితీయ... నిజామాబాద్ గెలుపొందిన క్రీడాకా రులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ సంఘం కార్యదర్శి బొబ్బిలి నర్సయ్య జిల్లా ఫుట్బాల్ సంఘం అధ్యక్షులు కార్యదర్శి కాంగ్రెస్ నాయకులు కుదురు ఫుట్బాల్ కోచ్ నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# పేదకుటుంబంలోని మరణించిన వ్యక్తి అంతక్రియలకు ఆర్థిక సహాయం

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండల కేంద్రం లోని అంబేద్కర్ నగర్ కాల నీకి చెందిన నల్ల బొంబా యి-గంగు ఈరోజు గుండె పోటుతో మరణించిం ది.విషయం తెలుసుకున్న స్థానిక కాంగ్రెస్ నాయకులు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇం చార్జి ముత్యాల సునీల్ రెడ్డి దృష్టి తీసుకోవడంతో పేద కుటుంబమైన నల్ల గంగు అంతక్రియల కోసం రూ5000/- వేలు ఆర్థిక సహాయం అందిచ డంతో బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి కుటుంబ సభ్యులకు రూ5000/- అందజేశారు.ఆర్థిక సహాయం అందించిన ముత్యాల సునీల్ రెడ్డికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సంజీవ్ గౌడ్,పార్టీ నాయకులు కుందారం శ్రీనివాస్,మహమ్మద్ యూనిస్,వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇమ్రాన్ ఖాన్,పుప్పాల విద్యా సాగర్,దొన్పాల్ సాయన్న,పఠాని కృష్ణం రాజు,గడ్డం సన్నిత్ యాదవ్,షేక్ ముజీబ్,జక్క పద్మారావు,గడ్డం సాయి కుమార్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్ అందజేత

**సూర్య రెంజల్**



విద్యార్థులు మంచి ప్రతిభా వంతులుగా ఎదగాలని ఉద్దేశంతో స్వచ్ఛంద సంస్థ నిర్వాకులు ఉచితంగా నోటు బుక్స్ అందించడం సంతోషకరమని మండల విద్యాశాఖ అధికారి ఆంజనేయులు అన్నారు. బుధవారం రెంజల్ మండలంలోని నీల ప్రైమరీ పాఠశాలలో విద్యార్థులకు శ్రీ దేవత యమునా మిత్ర గ్రూప్ సభ్యులు మరియు పతాంజలి యోగా సెంటర్ వినాయక నగర్ నిజామాబాద్ వారు కలిసి పేద విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్, పెన్నులు పెన్సిళ్లు, ఇతర సామాగ్రిని అందించడం సంతోషకరమన్నారు. విద్యార్థులు మంచిగా చదివి ఉత్తమ ప్రతిభను కనబరుస్తూ ఎదగాలని సంస్థ వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్, పి ఆర్ టి య మండల అధ్యక్షుడు సోమలింగం గౌడ్, కార్యదర్శి కిషోర్, ఉపాధ్యాయ బృందం లింగన్న, సాయిబాబా, రాజశ్రీ, శ్రీనివాస్, విద్యార్థులు సంస్థ నిర్వాకులు ఉన్నారు.

# పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీడీవో గంగాధర్

**సూర్య నిజాంసాగర్**



మండలంలోని గోర్గల్ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఎంపీడీవో గంగా ధర్ బుధవారం తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు విద్యను బోధిస్తున్న తీరును, పాఠశాలలో తరగతి గదులను, పాఠశాల పరిసరాలను ఆయన పరిశీలించారు. విద్యార్థు లకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని మధ్యాహ్న భోజ న నిర్వాహ కులకు సూచించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించా లని ఉపా ధ్యాయులకు సూచించారు. అనంతరం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పను లను, గ్రామపంచాయతీ లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలిం చారు.ఆయనతోపాటు గ్రామపంచాయతీ కార్యదర్శి యోగేష్, మాజీ ఉప సర్పంచ్ రామా గౌడ్, అజ్జం దుర్గయ్య లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# మీని ట్యాంక్ బండ్, వాక్ వే పనులు పరిశీలించిన చీఫ్ ఇంజనీర్

## - టి.శ్రీనివాస్ బృందం

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో వున్న పెద్ద చెరువు కట్ట పై నిర్మిస్తున్న మినీ ట్యాంక్ బండ్ పనులను చీఫ్ ఇంజనీర్ , టి శ్రీనివాస్, కామారెడ్డి, ఎస్ ఈ మల్లేష్ బుధవారం సాయంత్రం పరిశీలించారు పనులను వేగవంతం చేయాలని పనులు నాణ్యతగా వుండాలని ఎల్లారెడ్డి డి ఇ వెంకటేశ్వర్లు తో అన్నారు, ట్యాంక్ బండ్ పక్కన ప్రజలు నడవడానికి, నిర్మిస్తున్న వాక్ వే పనులు నాణ్యతగా వుండాలని ,ట్యాంక్ బండ్ పనులు, వాక్ వే పనులు నాణ్యతగా వుండాలని తొందరగా పూర్తి చెయ్యాలని సూచించారు ఆయన వెంట , డి ఇ వెంకటేశ్వర్లు, ఏ ఈ రాజేష్ బాబు,తో పాటు నీటి పారుదల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# జులై 13న నిజామాబాద్ లో ఊర పండుగ

**సూర్య - నిజామాబాద్**

ఇందూర్ సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింభించే ఊర పండుగను ఈ నెల 13వ తేదిన నిర్వహిస్తు న్నట్లు సర్వ సమాజ ఉత్సవ కమిటీ కన్వీనర్ రాంబార్తి గంగాధర్, కార్యదర్శి బంటు రాజేశ్వర్ తెలిపారు. ఊర పండుగ, బండారు నిర్వహనపై నిజామాబాద్ లో మంగళవారం సమావేశమై చర్చించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ వర్షాలు సంవృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, చిన్న పెద్ద ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలని గ్రామాదేవతలను కొలుస్తు ఊర పండుగను నిర్వహిస్తామన్నారు.